keratam.in
www.digital.keratam.in

# కెరటం

గురువారం, 18 మే 2023 పేజీలు 08

డైరెక్టర్(ఈ అండ్ ఎం), సింగరేణి అడ్వైసర్

## ఏరియాలో పర్యటన



3

ఆదివాసిల అభ్యున్నతికి అందరం

# కల్సి పనిచేయాలి




- ఆర్థికాభివృద్ధికి స్వయం ఉపాధి శిక్షణా కార్యక్రమాలు
- మహిళా సాధికారత కోసం మరిన్ని కార్యక్రమాలు చేపట్టాల్సిన అవసరం ఉంది
- ప్రాంత ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక శ్రద్ధ
- సమస్యలు తెలుసుకోవడానికి ఇక్కడకు పంపినందుకు దేవునికి ధన్యవాదాలు
- ఆదివాసీల ఆరోగ్య పరిరక్షణ చర్యల్లో రెడ్ క్రాస్ ద్వారా సేవలు
- తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందరరాజన్
- భద్రాచలం పట్టణంలో ఆదివాసీలతో ముఖాముఖి

**శామ్, మే 17(కెరటం ప్రతినిధి)**

ఆదివాసిలు సామాజికంగా, ఆర్థికంగా, విద్యాపరంగా అభివృద్ధిని సాధించడానికి అందరం కల్సి పనిచేయాల్సిన అవసరం ఉందని రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ తెలిపారు. బుధవారం భద్రాచలం పట్టణంలోని వీరబద్ర ఫంక్షన్ హాలులో ఆదివాసీలతో నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమంలో గవర్నర్ పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం ఆమె మాట్లాడుతూ ఆదివాసిల అభివృద్ధికి తన వంతుగా బైక్ అంబులెన్సులు, విద్యుత్ ఆటోలు ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని చెప్పారు. ఆదివాసిల పిల్లల విద్యాభివృద్ధికి అదనపు తరగతి గదులు, అంగన్వాడి కేంద్రాలు నిర్మించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఆదివాసిల ఆర్థిక ఆరోగ్య పరిరక్షణ చర్యల్లో భాగంగా గిరిరాజా కోళ్లు, చిరుధాన్యాలతో కూడిన ఆహారం అందించుటలో పాలు పంచుకోవడం చాలా సంతోషమన చెప్పారు. ఆర్థికాభివృద్ధికి స్వయం ఉపాధి శిక్షణా కార్యక్రమాలు, మహిళా సాధికారత కోసం మరిన్ని కార్యక్రమాలు చేపట్టాల్సిన అవసరం ఉన్నదని చెప్పారు. ఆరోగ్య పరిరక్షణ చర్యలు గురించి ప్రస్తావిస్తూ ఒక గవర్నర్, డాక్టర్గా సేవలు సంతృప్తి నిచ్చాయని చెప్పారు. అనీమియా, మలేరియా, మాల్ న్యూట్రిషన్ల బారి నుండి ప్రజలను కాపాడేందుకు మెడికల్ క్యాంపులు నిర్వహించాలని చెప్పారు. ఈ ప్రాంత ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక శ్రద్ధ చూపుతానని ఆమె పేర్కొన్నారు. ఆంధ్రాలో విలీనం అయిన ఐదు గ్రామ పంచాయతీలు కన్నాయిగూడెం, పిచుకలపాడు, పురుషోత్తపట్నం, గుండాల మరియు ఏటపాక గ్రామాల ప్రజలు వారు పడుతున్న ఇబ్బందులను తెలియచేశారని, తెలంగాణలో కలిపేందుకు సమస్యను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తన వంతు కృషి చేస్తానని చెప్పారు. తెలంగాణకు సరిహద్దునున్న రాష్ట్ర ప్రజలకు వైద్య సేవలు అందించుటలో భద్రాచలం ఏరియా ఆసుపత్రి ప్రధానమైనదని, డాక్టర్లు, పారామెడికల్ సిబ్బంది ఖాళీ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, భద్రాచలం శాసనసభ్యులు భర్తీకి చర్యలు తీసుకోవాలని కోరగా భర్తీ చేయు విధంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. మీ సమస్యలు తెలుసుకోవడానికి ఇక్కడకు పంపినందుకు దేవునికి ధన్యవాదాలు తెలిపారు. ఆదివాసీల ఆరోగ్య పరిరక్షణ చర్యల్లో రెడ్ క్రాస్ ద్వారా సేవలు అందిస్తామని చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసిల అభివృద్ధికి ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నాయని, అయినప్పటికి ఆదివాసిల జీవితాల్లో ఆశించిన స్థాయిలో మార్పులు రాకపోవడానికి గల కారణాలపై అన్వేషణ చేస్తామని చెప్పారు. ఆదివాసిల జీవితాల్లో అసమానతల గొలుసులు తెంచడానికి మరియుఉ సమాన అవకాశాలు కల్పనకోసం ప్రతి ఆదివాసి కృషి చేయాలని చెప్పారు. ఆదివాసిలు అన్ని రంగాలలో అభవృద్ధి సాధించాలని, వారి జీవితాల్లో మార్పులు రావాలని, అభివృద్ధి చెందాలని, వారి జీవితాల్లో చిరునవ్వులు విరబూయాలని, మీ అభివృద్ధిలో నేను ఒకరిగా ఉంటానని చెప్పారు. ఆదివాసిల సమస్యల పరిష్కారం కోసం చక్కటి కార్యక్రమం ఏర్పాటు చేశారని నిర్వాహకులను అభినందించారు. తెలుగులో ప్రసంగం ప్రారంభించిన గవర్నర్ నేను తమిళనాడు ఆడబిడ్డనని, తెలంగాణకు అక్కనని చెప్పారు. 5 గ్రామ పంచాయతిలు ఆంద్రాలో ఉంటడం వల్ల పడుతున్న ఇబ్బందులు విన్న ఆమె చాలా బాధకలిగించాయని, సమస్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని చెప్పారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ ప్రైవేట్ కార్యదర్శి భవాని శంకర్, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డిఆర్డిఓ మధుసూదన్ రాజు, ఉద్యాన అధికారి జినుగు మరియన్న, సహకార అధికారి వెంకటేశ్వర్లు, ఇంటర్మీడియట్ అధికారి సులోచనారాణి, గిరిజన సంక్షేమ శాఖ డిడి రమాదేవి, మైనార్టీ సంక్షేమ అధికారి సంజీవరావు, ఏపిఓ జనరల్ దేవిద్రరాజు, ఆర్డీఓ రత్నకళ్యాణి పాల్గొన్నారు.





నీటి సంరక్షణలో జిల్లాకు

## జాతీయ స్థాయి అవార్డు

**హర్షం వ్యక్తం చేసిన జిల్లా కలెక్టర్ అనుదీప్**

**శామ్, మే 17(కెరటం ప్రతినిధి)**

నీటి సంరక్షణకు చేసిన కృషికి మన జిల్లాకు జాతీయ నీటి అవార్డుల విభాగంలో ముల్కలపల్లి మండలం, జగన్నాథపురం గ్రామ పంచాయతీకి జాతీయస్థాయిలో ప్రధమ స్థానంలో అవార్డు సాధించడం పట్ల జిల్లా కలెక్టర్ అనుదీప్ హర్షం వ్యక్తం చేశారు. బుధవారం కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ కార్యదర్శి నుండి మన జిల్లా జాతీయ స్థాయిలో ప్రథమస్థానంలో అవార్డ్ వచ్చినట్లు లేఖ పంపినట్లు ఆయన తెలిపారు. నీటి సంరక్షణకు చేపట్టిన చర్యలు ఫలితంగా మన జిల్లాకు జాతీయ స్థాయిలో 2022 సంవత్సరానికి మొదటి అవార్డు సాధించించామని, నీటి సంరక్షణ చర్యల్లో బాగస్వాములైన పంచాయతి రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ సిబ్బందిని జిల్లా కలెక్టర్ అనుదీప్ అభినందించారు.



2

డయాలసిస్

## కేంద్రాలు సిద్ధం

- మణుగూరు, ఇల్లందులలో ప్రారంభించడానికి ఏర్పాట్లు
- అతి త్వరలోనే డయాలసిస్ సేవలు అందుబాటులోకి..
- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

# డయాలసిస్ కేంద్రాలు  సిద్ధం

- మణుగూరు, ఇల్లందులలో ప్రారంభించడానికి ఏర్పాట్లు
- అతి త్వరలోనే డయాలసిస్ సేవలు అందుబాటులోకి..
- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి




**శామ్, మే 17(కెరటం ప్రతినిధి)**

మణుగూరు, ఇల్లందులలో డయాలసిస్ కేంద్రాలు సిద్ధమైనట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు మూడు డయాలసిస్ కేంద్రాలు మంజూరు కాగా అందులో రెండు కేంద్రాలు ప్రాంతీయ ఆసుపత్రి మణుగూరు, సామాజిక ఆరోగ్య కేంద్రం ఇల్లందులలో ప్రారంభించడానికి సిద్దం చేశామని అతి త్వరలోనే డయాలసిస్ సేవలు అందుబాటులోకి రానున్నాయని ఆయన తెలిపారు. ప్రస్తుతం జిల్లాలోని కొత్తగూడెం ఆసుపత్రి నందు 5 మెషిన్లతో, ప్రాంతీయ ఆసుపత్రి భద్రాచలం ఆసుపత్రి నందు 10 మెషిన్లతో డయాలసిస్ సేవలు అందిస్తున్నామని చెప్పారు. డయాలసిస్ రోగులకు ఈ రెండు కేంద్రాలు సరిపోక చాలా మంది వ్యాధిగ్రస్తులు వంతులు కోసం వేచి ఉండాల్సిన పరిస్థితి ఉండేదని, నిరీక్షించే వారని చెప్పారు. వ్యాధిగ్రస్థులకు సకాలంలో డయాలసిస్ సేవలు అందక ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లగా అదనంగా మూడు నూతన డయాలసిస్ కేంద్రాలు ప్రాంతీయ ఆసుపత్రి మణుగూరు, సామాజిక ఆరోగ్య కేంద్రం ఇల్లందు, సామాజిక ఆరోగ్య కేంద్రం అశ్వారావుపేటలో ఏర్పాటు చేయుటకు నిధులు మంజూరు చేసినట్లు ఆయన చెప్పారు. ఒక్కో కేంద్రానికి 50 లక్షల చొప్పున మొత్తం ఒక కోటి 50 లక్షలతో. మొత్తం మూడు నూతన కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ప్రతి కేంద్రంలో 5 డయాలసిస్ యంత్రాలతో వ్యాధి గ్రస్థులకు సేవలు అందుబాటులోకి రానున్నాయని తెలిపారు. నూతన కేంద్రాలు ఏర్పాటు ద్వారా డయాలసిస్ రోగులు డయాలసిస్ కొరకు భద్రాచలం, కొత్తగూడెం ఆసుపత్రులకు సుదూరం ప్రయాణం చేయకుండా స్థానికంగానే ఉచితంగా డయాలసిస్ సేవలు అందించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ డయాలసిస్ కేంద్రాలు ఏర్పాటుతో వ్యాధి గ్రస్థులకు వ్యయ ప్రయాసల భారం తగ్గనున్నదని ఆయన చెప్పారు. ఈ నెల చివరి వరకు సామాజిక ఆరోగ్య కేంద్రం అశ్వారావుపేట లో కూడా డయాలసిస్ కేంద్రం సేవలు అందుబాటులోకి తీసుకురానున్నట్లు చెప్పారు.





## గవర్నర్‌ను కలిసిన ఎల్‌హెచ్‌పిఎస్ నాయకులు

**శామ్, మే 17(కెరటం ప్రతినిధి)**


లంబాడి హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందరరాజన్‌ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు గెస్ట్ హౌస్‌లో కలిసి గిరిజన సమస్యలపై గవర్నర్‌కి న్యాయవాది,లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు బానోత్ రమేష్ నాయక్ వినతి పత్రం అందించారు. గిరిజన ఏజెన్సీ ప్రాంతాల్లో మైనింగ్ కార్యకలాపాలు నిర్వహిస్తూ సింగరేణి సంస్థ గిరిజనల హక్కులను కాలరాస్తుందని ఉద్యోగ నియామకాలలో రూల్‌అప్ రిజర్వేషన్లు అమలు చేయడం లేదని కారుణ్య నియామకాల్లో సైతం రూల్ అప్ రిజర్వేషన్లు అమలు చేయకపోవడం వల్ల గిరిజనులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని, వెంటనే సింగరేణిలో జరుగుతున్న కారుణ్య నియామకాలపై క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ జరిపి రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే తెలంగాణ రాష్ట్రంలో ప్రధాన గిరిజన సమస్యలైన పోడు భూములకు పట్టా పాసు పత్రాలు పంపిణీ 2006 అటవీ హక్కు చట్టం సక్రమంగా అమలు చేసి గిరిజనులకు న్యాయం చేయాలని, గిరిజన 10% రిజర్వేషన్లను తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలని, భారత రాజ్యాంగంలోని 5వ షెడ్యూల్లోనీ గిరిజన చట్టాలైన 1/70 పెసా, చట్టాల ఉల్లంఘన జరుగుతుందని తెలంగాణ రాష్ట్రంలో తీవ్రంగా గిరిజనులు తీవ్రంగా నష్టపోయారని గిరిజనులకు కనీస రక్షణ కలిపించడంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని గిరిజన తెగలపై హత్యలు అత్యాచారాలు అధికమయ్యాయి అని వెంటనే వీటి పై సమగ్ర విచారణ జరిగి గిరిజన చట్టాల సక్రమకై చర్యలు తీసుకోవాలని పలు సమస్యలను గవర్నర్‌కి విన్నవించీ వినతి పత్రం అందించడం జరిగింది. గవర్నర్ ని కలిసిన వారిలో లంబాడీ స్టూడెంట్ ఆర్గనైజేషన్ ఎల్ఎస్‌వో జిల్లా అధ్యక్షుడు గుగులోత్ మోహన్ నాయక్, తదితరులు పాల్గొన్నారు

# మహిళల గుండెను పదిలంగా ఉంచే చిట్కాలు

**హైదరాబాద్,మే 17(కెరటం ప్రతినిధి)**

శరీరంలో రక్త ప్రసరణ పీడనం అధికంగా చాలా ఎక్కువ కాలం ఉన్నప్పుడు అది అధిక రక్తపోటు (హై బ్లడ్ ప్రెషర్)కు దారితీస్తుంది, దానినే హైపర్‌టెన్షన్ అని కూడా పిలుస్తారు. హైపర్‌టెన్షన్‌ను సిస్టోలిక్ రక్తపోటు స్థాయి ిబి 140 %ఎఎన్త్ర% లేదా డయాస్టొలిక్ రక్తపోటు స్థాయి బిిగ 90 %ఎఎన్త్ర% గా నిర్వచించబడింది.

భారతదేశం మొత్తం జనాభాలో 24 శాతం మంది పురుషులు మరియు 21.3 శాతం మంది స్త్రీలు అధిక రక్తపోటుతో బాధపడుతున్నారు. పట్టణ ప్రాంతాల్లో 33 నుండి 40 శాతం మంది అధిక రక్తపోటుతో బాధపడుతుండగా, అదే గ్రామీణ ప్రాంతాల్లో 12 నుండి 17 శాతంగా ఉన్నది. ప్రపంచవ్యాప్తంగా చూసినట్లయితే 24.8 శాతం మంది మహిళలు అధిక రక్తపోటుతో బాధపడుతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో 26.1 శాతం మంది మహిళలు అధిక రక్తపోటుతో బాధపడుతున్నారు. మహిళల్లో అధిక రక్తపోటు సమస్యను తరచుగా తక్కువగా అంచనా వేయడంతో పాటు సరిగా గుర్తించడంలేదు. హైపర్‌టెన్షన్‌తో బాధపడుతున్న వ్యక్తుల్లో కేవలం 14.5 శాతం మంది మాత్రమే చికిత్స పొందుతున్నారు.




అధిక రక్తపోటు ఎల్లప్పుడూ లక్షణాలను అనుసరించదు. మైకంగా ఉండడం, చర్మం ఎర్రబడటం వంటివి దీని సాధారణ లక్షణాలు. ఎక్కువగా తినడం, ఊబకాయం, కుటుంబ చరిత్ర, పొగాకు లేదా మద్యం సేవించడం వంటి ఒత్తిడి సంబంధిత అలవాట్లు మహిళల్లో అధిక రక్తపోటుకు దారితీసే ప్రమాద కారకాలుగా ఉంటాయి. మూత్రపిండాల వ్యాధి, డయాబెటిస్ మెల్లిటస్ మరియు స్లీప్ అప్నియా వంటి దీర్ఘకాలిక ఆరోగ్య పరిస్థితులు అధిక రక్తపోటుకు దారితీయవచ్చు. గర్భం అనేది గుండెకు ప్రకృతి పెట్టే ఒక ఒత్తిడి పరీక్ష. గర్భధారణ సమయంలో ఏర్పడిన ఆరోగ్య సమస్యలు, ఆ తర్వాత క్రమంగా మాయమైనప్పటికీ, మీ గుండెకు రాబోయే ఇబ్బందిని సూచిస్తాయి. చాలా మంది మహిళలు ప్రసవానంతరం 12 నెలలలోపు వారి పూర్వ బరువును తిరిగి సాధించలేరు. ఇది వారి గుండె సంబంధిత సమస్యల ప్రమాదాన్ని కూడా పెంచుతుంది. గాఢమైన నిద్ర అనేది అధిక రక్తపోటును మరియు హృదయ స్పందన రేటు తిరిగి సాధారణ స్థితికి చేరుకునేలా చేస్తుంది. నిద్రలేమి సమస్య రక్తపోటు ప్రమాదాన్ని పెంచుతుంది. ఎక్కువ సమయం నిశ్చల జీవనశ్కెలి కూడా రక్తపోటు ప్రమాదాన్ని పెంచుతుంది. అధిక రక్తపోటుకు చికిత్స చేయకుండా అలానే వదిలేస్తే, తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. అధిక రక్తపోటుతో బాధపడే స్త్రీలలో కంటి చూపుకు సంబంధించిన సమస్యలు పెరిగే అవకాశం ఉంది. వారు పక్షవాతం లేదా మూత్రపిండ వైఫల్య సమస్యకు గురవుతారు. ఇతర వ్యాధుల కంటే గుండె జబ్బులే మహిళలను అధికంగా బలితీసుకుంటున్నాయి.

అధిక రక్తపోటు నివారణ మరియు నిర్వహణ కోసం కొన్ని చిట్కాలు

- ఆహారంలో ఉప్పు తీసుకోవడం బాగా తగ్గించండి – రోజుకు ఒక టీస్పూన్ (ద2400 మిల్లీ గ్రాములు) కంటే తక్కువ ఉప్పు తీసుకోవాలి.
- పండ్లు మరియు కూరగాయలను ఎక్కువగా తీసుకోండి. పండ్లతో పాటు కూరగాయలను ఒక రోజులో 7 సార్లు తీసుకునేలా లక్ష్యం పెట్టుకోండి.
- శరీరానికి అవసరమైన సమతుల ఆహారం తీసుకోండి.

ధూమపానం / పొగాకు నమలడం మానేయండి.

- ఆల్కహాల్ తీసుకోవడాన్ని తగ్గించండి, రోజుకు అయితే 2 డ్రిరక్‌లు మరియు వారానికి 9 కంటే తక్కువ డ్రిరక్‌లు తీసుకోవాలి
- శారీరక కదలికలు ఎక్కువసేపు ఉండేలా మరియు తక్కువసేపు కూర్చునేలా అలవాటు చేసుకోవాలి.

శారీరకంగా ఏ పని చేయకుండా వుండకండి. మీరు ఆనందించే మరియు మీ జీవనశ్కెలికి సరిపోయే కార్యాచరణను ఎంచుకోండి. రోజుకు ఒక 30 నిమిషాలుగా లక్ష్యం పెట్టుకోండి.

- ఆరోగ్యకరమైన బరువును సాధించండి మరియు నిర్వహించండి. నడుము చుట్టుకొలత 88 సెం.మీ కంటే తక్కువగా ఉండేలా చూసుకోవాలి.
- ఒత్తిడిని నిర్వహించండి. మీపట్ల శ్రద్ధ వహించే వారితో సన్నిహితంగా ఉండండి. తగినంత నిద్రను పొందండి.
- రక్తంలో చక్కెరను నియంత్రించండి.
- మీ రక్తపోటును క్రమం తప్పకుండా పర్యవేక్షించుకోండి మరియు నమోదు చేయండి.
- వైద్యులు సూచించిన విధంగా మీ మందులను క్రమం తప్పకుండా తీసుకోండి.

**- డాక్టర్ స్వాతి గోగినేని**

**కన్సల్టెంట్ ప్రసూతి వైద్యురాలు మరియు గైనకాలజిస్ట్, అపోలో క్రెడిల్ అండ్ చిల్డ్రన్స్ హాస్పిటల్, జూబ్లీ హిల్స్, హైదరాబాద్.**

### డైరెక్టర్(ఈ అండ్ ఎం), సింగరేణి అడ్వైసర్

# ఏరియాలో పర్యటన

**శామ్, మే 17(కెరటం ప్రతినిధి)**

సింగరేణి కొత్తగూడెం ఏరియాలో బుధవారం జిఎం కార్యాలయము, సత్తుపల్లి జేవిఆర్ఓసిపి, జేవిఆర్ఓసియ సిహెచ్‌పిలను సింగరేణి సంస్థ డైరెక్టర్(ఈ అండ్ ఎం) డి.సత్యనారాయణ, అడ్వైసర్ డి.ఎన్.ప్రసాద్ సందర్శించారు. అందులో భాగంగా కొత్తగూడెం ఏరియా జిఎం కార్యాలయంలో జిఎం ఛాంబర్ నందు డైరెక్టర్(ఈ అండ్ ఎం) డి.సత్యనారాయణ, అడ్వైసర్ డి.ఎన్.ప్రసాద్ కొత్తగూడెం ఏరియాలోని గనుల ద్వారా బొగ్గు ఉత్పత్తి, ఓబి వెలికితీత గురించి, బొగ్గు రవాణా మరియు ప్రతిపాధిత వికేఓసి విస్తరణ పనుల గురించి, అదే విధముగా సత్తుపల్లి జేవిఆర్ఓసి నందు ఏర్పాటు చేసిన సిహెచ్‌పి



ద్వారా జరిగే బొగ్గు రవాణా గురించి, కొత్తగూడెం ఏరియా జిఎం జక్కం రమేష్‌ని, సంబంధిత జనరల్ మేనేజర్లతో సుధీర్ఘముగా చర్చించారు. అదే విధముగా రక్షణతో కూడిన ఉత్పత్తి, ఉత్పాదకతని పెంచటానికి తీసుకొనవలసిన సూత్రాలను కొత్తగూడెం ఏరియా జిఎం జక్కం రమేష్‌కి వివరించారు. అనంతరం సత్తుపల్లి జేవిఆర్ఓసి సిహెచ్‌పిని సందర్శించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి సంస్థ డైరెక్టర్(ఈ అండ్ ఎం) డి.సత్యనారాయణ, అడ్వైసర్ కోల్ డి.ఎన్.ప్రసాద్, కొత్తగూడెం ఏరియా జిఎం జక్కం రమేష్, జిఎం(పిపి) కే.కొండయ్య, జిఎం(సిహెచ్‌పి) సి.స్వామి నాయుడు, జిఎం(ఓసితపి) వైజికే మూర్తి, ఎస్‌ఓ టు డైరెక్టర్ ఈ అండ్ ఎం జిఎం సూర్య కుమార్, ఏరియా ఇంజనీర్ వై.రఘు రామిరెడ్డి, పిఓ వికేఓ సివ శ్రీరమేష్, ఇతర అధికారులు పాల్గొన్నారు.








## సమస్యలు పరిష్కరించాలని పిట్ సెక్రెటరీని కలిసిన రజాక్

**శామ్, మే 17(కెరటం ప్రతినిధి)**

సివిల్ డిపార్ట్మెంట్లో ఉన్న సమస్యలపై పిట్ సెక్రెటరీ సిహెచ్ కుమార్ ఆధ్వర్యంలో ఉద్యోగుల సమస్యలను టీబీజీకేస్ వైస్ ప్రెసిడెంట్ రజకు తెలపడం జరిగింది. వారు వెంటనే స్పందిస్తూ ఈఈ రాజారామ్ దృష్టికి తీసుకెళ్లి, వెంటనే పరిష్కరించాల్సిన తెలపడం జరిగింది. అదేవిధంగా రుద్రంపూర్ ,రామవరం కాలనీలో వచ్చినటువంటి నీటి ఇబ్బందిని తెలియజేస్తూ, నీటి సరఫరాకు సంబంధించి పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేసి కాలనీవాసులకు ఇబ్బందులు లేకుండా చూడాలని కోరడం జరిగింది. వారితో పాటు సిహెచ్ కుమార్ స్వామి, భాస్కర్, మోహన్ రెడ్డి, వెజ్జల శ్రీనివాస్, లెనిన్ బాబు, కొమరయ్య, పోశం శ్రీనివాస్, శ్రీనివాస్, భరత్, చిరంజీవి, రాజేందర్, కోరి తదితరులు పాల్గొన్నారు.



## ఐకేపీ వీవోఏల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

### టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు

**శామ్, మే 17(కెరటం ప్రతినిధి)**



ఐకేపీ వీవోఏల సమస్యలు వెంటనే పరిష్కరించాలని టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు అన్నారు. ఈ సందర్భంగా నాగా సీతారాములు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఐకేపీ వీవోఏల సమస్యలు పరిష్కరం అవుతాయనుకుంటే గ్రేడింగ్ విధానంతో కెసిఆర్ ప్రభుత్వం పని భారం మోపుతూ ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. గ్రామాల్లోని మహిళలందరిని ముందుకు నడిపిస్తు వారికి బ్యాంకుల నుండి లోన్ల రూపంలో అప్పులు ఇప్పించి వారికి స్వయం ఉపాధి కల్పిస్తూ వారిని ఆర్థికంగా సామజికంగా అభివృద్ధికి తొడ్పాడే వీవోఏలు నేడు తమకు కనీస వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ నిప్పుల కొలిమిని తలపించే ఎండల్లో నిరవధిక సమ్మెకు దిగడం బాధాకరమన్నారు. ఐకేపి విఓ ఏ మహిళా ఉద్యోగులు సమ్మెకు దిగి నెల దాటిన తెలంగాణ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా చర్చలకు పిలవకుండా ఉండటం ప్రభుత్వ నిరంకుశ ధోరణికి నిదర్శనం అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వారిని చర్చలకు పిలిచి వారి న్యాయమైన డిమాండ్ లను నెరవేర్చాలన్నారు.

